Regd No. N. 45 / M. 3813

గోలకొండ
కవులసంచిక
చందాదారులకు
౧ రూపాయి
మే సేజరు.
గోలకొండ పత్రిక
త్రూప్ బజారు,
హైద్రాబాదు-దక్కన్.

గోలకొండపత్రిక

103409

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైద్రాబాద
వివరములకు
నిజాంరాష్ట్ర
పరిపాలనము
వెల ౭ అణాలు
గోలకొండ బుక్ డిపో
త్రూపుబజారు,
హైద్రాబాదు.

సంపుటము ౧౨ హైద్రాబాదు-దక్కన్ శా.శ.౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర ఫాల్గుణ బ॥ ౭ (౨౧ అర్ధిబెహెష్త ౧౩౪౭ ఫ.) గురువారము సంచిక ౭౯

రాక్షసత్వములో అగ్రతాంబూలము బడసిన ఆస్ట్రియా

వియానా నగరములో ౧౭౦౦౦ "ఆత్మహత్యలు"

విధి విరామములేని అరెస్టులు

వియానా, మార్చి ౨౩

ఆదేమి దురదృష్టమోగాని జర్మనీ వియంత మైన హిట్లరుకు యూదులతో అగర్భశత్రుత్వ మేర్పడినది. ఆ పరిపాలనమువందు యూదుడుగా పుట్టుటయే ఘోరనేరముగా గణ్యము.

నేడు రక్తపాతములేక ఆస్ట్రియా కబళింపబడినది. జర్మనీ న్యాయములు, సిద్ధాంతములు విచ్చలవిడిగా అచరించబడుచున్నవి.

అఖిల ప్రపంచ యూదుమహాసభవారు ఆస్ట్రియాయందు జరుగుచున్న రాక్షసకృత్యములను, అమానుషక్రియలను తమఅసమ్మతి ముక్తకంఠముతో ఘోషించుచు "మాతృదేశమగు జర్మనీయందు యూదుల విషయములో అవలంబింపబడుచున్న కఠినాతికఠినములకన్న ఆస్ట్రియాయందు వీరివిషయమై నాచరింపబడుచున్న నియమములు కఠినతమములు గాగలవ"ని వాపోవుచున్నారు.

అన్స్లుస్ గారి ఆగమనముతో రాజధాని నగరమగు వియానాయందింతవరకు ౧౭౦౦౦ ఆత్మహత్యలు — దీనియందు యూదులే అధికసంఖ్యాకులు — జరిగినవి. ఘోరరాజకీయ ప్రవర్తనములతో భావికాలము నిరాశాపూరితమైన ఆర్యులనేకులు ఆత్మహత్య శరణుజొచ్చిరి. "వైద్యులవద్దకు విధి విరామములులేక విషసంబంధరోగులు అరుదెంచుచున్నారు. నానాటికి అరెస్టులు విపరీతములగుచున్నవి."

౧౫ మార్చినుండి దాదాపుగా ప్రతిరోజు ౧౫౦ యూదులశవములు దహన ప్రదేశములందు అగ్నిసంస్కారము బడయుచున్నవి. ఇంత అపూర్వము రోజుకు సగటున కేవలము జరుగుచుండెనని వారి పత్రికాప్రకటనమునందుల్లేఖింపబడినది.

వైప్లవికుల బాంబుల ప్రయోగము

బార్సిలోనా, మార్చి ౨౨

వీరగోనా, దుర్యాయన్ ప్రదేశములపై ఇటాలియ విమానములు ఘోరముగా బాంబుల ప్రయోగించినందున ౫౪ మరణించిరి ౭౨ గాయపడిరి.

స్విట్జర్లండు స్వాతంత్ర్యము

బర్నె, మార్చి ౨౩.

"పరమేశ్వర ప్రసాదితమగు పితృదేశ స్వాతంత్ర్యమును మేమందరము మాదిలో ప్రాణములుండువరకు యేకమై సమిష్టికృషితో సంరక్షించితీరెదము"ని అధ్యక్షులగు బామార్ మంత్రివర్గమండలి యుద్ధసభ్యులు జనసమూహమునందు ఫ్రెంచి, జర్మని, యిటాలియన్ భాషలలో చదివిరి.

"ఆస్ట్రియాయందేర్పడిన యిటీవలి పరిస్థితుల వలన స్విట్జర్లండు తన తాటస్థ్య పద్ధతి ఫలించువరకు ఆచరించుచుండును. జనులలో కలిగిన ఆపోహలు దూరపరచవలయును"ని స్విట్జర్లండు తన స్వాతంత్ర్యసంరక్షణార్థ మవలంబించిన తాటస్థవిధానమును విశదపరచిరి.

సభ్యులు సభనుండి లేచిపోవుట

ఢిల్లి, మార్చి ౨౩

రాజప్రతినిధిగారివలన సర్టిఫై చేయబడినపైనాన్సుబిల్లు అంగీకారమునందు అర్థిక కార్యదర్శిగారు శిష్టసభయందు ప్రవేశపెట్ట కాంగ్రెసు సభ్యులు, అభివృద్ధిపక్షమువారు బిల్లుగురించి తమ అసమ్మతి తెలుపుచు సభనుండి వెడలిపోయిరి.

కాంగ్రెసుపక్ష నాయకులగు వి. రామదాసుపంతులుగారు, అభివృద్ధిపక్ష నాయకులగు రాంశరణ్ దాసుగారు బిల్లుచర్చయందు పాలుగొనదలచలేదనియు, బిల్లును వోటుకుపెట్టిన ప్రతిఘటించెదమని విశదపరచిరి.

కాంగ్రెసు సభ్యులు, అభివృద్ధిపక్షమువారు సభనుండి వెడలిపోయినపిదప బిల్లుపై జరుగు వివరములు గమనించుట కాసీనులైయుండిన హాసన్ యిమాంగారు బిల్లుసభయందు విచారణకై ప్రవేశపెట్టబడినపుడు "నిలుపుదల"ని పలికిరి.

ఇమాంగారు భేదము విశదపరచ అధ్యక్షులు వీలులేదని తెలుప "మాకు బాధ్యత ప్రభుత్వముతో ప్రతికూలతగలదు. అధ్యక్షులవిషయమై మేము మాఅసమ్మతి ప్రకటించదలచలేదు. ఇట్టి పరిస్థితులలో సభనుండి వెడలిపోవుటయు సభలేక అధ్యక్షులసంబంధములో కొలదు. కాబట్టి మీరు మీరూలింగును పునరాలోచించ అశించుచున్నాన"ని పలికిరి. పం. హృదయనాథకుంజూరు: "వెడలిపోవుటలో మాస్వత్వము నతిక్రమించలేదు.

మీచర్యయే సభ, గౌరవసభ్యుని అగౌరవపరచుచున్నద"ని అధ్యక్షులగు మాణిక్జీ దాదాభాయిగారు నుడివిరి.

సభానాయకులగుసర్ జగదీశప్రసాదుగారు సభను ౧౫ నిమిషములవరకాపుదల చేయుటకు కోరిరి.

పరిస్థితుల పరిష్కారముకై అధ్యక్షులు ౧౫ నిమిషములవరకు సభ నాపివేసిరి. చివరకు ౨౫ వోట్లతో బిల్లు అంగీకరింపబడెను.

రవీంద్ర మహాత్ముల సంభాషణలు

కలకత్తా, మార్చి ౨౩

నిన్న సాయంకాలము రవీంద్రనాథఠాగూరుగారు "ఉడ్ బర్న్" పార్కునందు మహాత్ముని సందర్శించి సుమారు ౪౦ నిమిషములవరకు ముచ్చటించిరి. బెంగాలు నావరించియున్న వివిధ విషయములగురించి సంభాషణలు జరిగియుండునని అనుమానింపబడుచున్నది.

తిరువాన్కూరులో నిర్బంధారంభము

(గోలకొండవిలేఖరి)

తిరువేంద్రము మార్చి ౨౩

ఇంచుమించుగా స్వదేశ సంస్థానములలో నిర్బంధవిధాన మారంభమైనది. సంస్థానములన్నిటికి మకుటమనదగిన హైదరాబాదునందు అభివృద్ధివిషయములలో ముందంజవేయుచున్నదని ప్రపంచఖ్యాతి బడయగలిగిన మైసూరు యీవిషయములందు నాయకత్వము వహించిన వనవచ్చును. "మేము వెనుకంజవేసితిమ"ని మా ప్రభుత్వమువారు విద్యావిషయములందు అదర్శప్రాయముగా నున్నను, పత్రికాస్వాతంత్ర్యము నిరోధించుటకు ప్రారంభించిరి.

నగరకోటలనుండి తిరువేంద్రము శాసనసభ్యులు, (పూర్వపు) స్టేటు కాంగ్రెసు కార్యకారిణీ సంఘసభ్యులగు శ్రీ వి. చిదంబరం పిళ్లెగారి సంపాదకత్వమున వెలువడుచున్న "తమిళియన్" యను వారి పత్రికయందు "నూతన ప్రజాపరిపాలనము"ను శీర్షికక్రింద కొన్ని వ్యాసములు ప్రకటితములైనందున ప్రభుత్వమువారు పత్రికాశాసనమందలి ౫ వ సెక్షను ప్రకారము మందలించిరి. పత్రికాసంపాదకులు, నిర్వాహకులు యీనిర్బంధవిధానమునకు అసమ్మతి తెలుపుచు పత్రికాప్రకటన మాపివేసిరి.

లిథూనియా అంగీకారము

వార్సా, మార్చి ౨౧

పోలెండు ప్రభుత్వమువారంపిన తుదిసందేశమును అక్షరాల లిథూనియా అంగీకరించినటుల ఇస్టోనియాయందు పోలెండు మంత్రిగారికి లిథూనియా మంత్రిగారు ప్రత్యుత్తరమొసగిరి?

౩౦౦ కార్మికుల సమ్మె

కలకత్తా, మార్చి ౨౪

వాదియందలి జనుపనార కర్మాగారమునందు సుమారు ౩౦౦ కార్మికులు జీతాభివృద్ధిని కర్మాగారాధిపతులు నిరాకరించినందున సమ్మె జరిపిరి.

అనుమతి రద్దుచేయబడుట

ఉదగీర్, మార్చి ౨౨

ఈ తాలూకాయందు ఆర్యసమాజికులు పార్కసంకల్పమున పతాకాభివందనానంతర మూరేగింపు, కవ్వ్జ మిదలు తాలూక్దారులగు రాజాకు ధరంకరణ్ గారొసగిరి. కాని మహమ్మదీయులు ప్రతిఘటించినందున అనుమతి రద్దుచేయబడినది.

నిజామాబాదులో రిమాండు జైలులోనుండి హైకోర్టువారి ఆజ్ఞచే జమానతుపై విడుదల చేయబడినవారలు,

శ్రీ సాంబయ్యాచారి

శ్రీ మునిపల్లి శ్రీనివాస్

ఆస్ట్రియాలో వీరపూజలు

వియానా, మార్చి ౨౨

డా. డాల్ఫస్ గారిని హత్యగావించిన ఆటో ప్లానెటాగారి సమాధివద్దకు ప్రతిరోజు వందలకొలది వీరపూజా ధురంధరులరుదెంచి భక్తిపూర్వకముగా పుష్పములతో పూజించుచున్నారు.

రాష్ట్రియప్రభుత్వములకు కోటి ౨౫ లక్షల రూప్యములు

ఢిల్లి, మార్చి ౨౩

కేంద్రప్రభుత్వమున కందజేయబడిన ఆంచనల ప్రకారము ఆదాయపు పన్ను సందర్భములో యీ ఆర్థిక సంవత్సరములో క్రిందివిధముగా విభజింపబడున్న కంగీకరించినటుల గలదు — మదరాసు ౧౯ లక్షల ౩౫వేలు, బొంబాయి ౨౫ లక్షలు, బెంగాలు ౨౫ లక్షలు, సంయుక్తరాష్ట్రములు ౧౯ లక్షల ౭౫ వేలు. పంజాబు ౧౦ లక్షలు, బిహారు ౧౨ లక్షల ౫౦వేలు మధ్యరాష్ట్రములు ౬ లక్షల ౨౫ వేలు అసాము ౨ లక్షల ౫౦ వేలు, సరిహద్దురాష్ట్రము ౧ లక్ష ౨౫ వేలు. ఒరిస్సా ౨ లక్షల ౫౦ వేలు, సింధు ౨ లక్షల ౫౦వేలు.

జపానువారు ఆత్మహత్యయని నిర్ణయించుట

షాంఘాయి, మార్చి ౨౪

ఇటీవల అంతర్జాతీయ ప్రదేశమునుండివచ్చుచుండిన రొమిళ్ కూటూరునందలి వ్యక్తిని జపానువారు తుపాకులు పేల్చి చంపినటుల ప్రకటింపబడిన వార్త అసత్యమనియు అవ్యక్తియే ఆత్మహత్యచేసుకొనినటుల జపానువారు ప్రకటించుచున్నారు.

భజన ఆపినవారల అరెస్టులు

పాలమాకుల, మార్చి ౨౩

౧౦ మొహర్రం తేదిన గ్రామమందలి హిందువులు కొందరు హనుమదాలయమునందు భజనచేయు సందర్భమున కొందరు మహమ్మదీయులు పోలీసుపటేలుగారి యుక్తముగా దౌర్జన్యముతో దేవాలయమున ప్రవేశించి భజన, హార్మోనియముల లగులగొట్టి అల్లరిచేసిరి. విషయము పోలీసు వారికి రిపోర్టుచేయబడినది. పోలీసు దుండగీయులను అరెస్టుచేసిరి

ప్రజా సమ్మతిలేక మార్పు వీలులేదు

సంస్థాన ప్రజల జన్మసత్వములు సంరక్షింప బడవలయును

సర్దారు వల్లభాయి పటేలుగారి హెచ్చరిక

రాజకోట మార్చి ౨౧

"నృగముల మాదిరి ప్రజలు వారిసమ్మతిలేనిది మార్పు వీలులేదు. ఫెడరేషన్ యందు సంస్థానాధిపతుల ప్రతినిధులతో కాంగ్రెసు సభ్యులు చేరజాలరు. సంస్థానములందు బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థాపనములు లేనిది సంస్థానప్రజా ప్రతినిధులేర్పడనిది అవిషయము ఆలోచింపబడజాలద"ని సర్దారువల్లభాయిపటేలుగారు రాజకోట ప్రజల బహిరంగసభయందు నుడివిరి

"బ్రిటిషుసామ్రాజ్యత్వము, సంస్థానాధిపతులించుకైనను సంస్థానప్రజల గమనించక నేరముజరుపుకొనుచున్నారు. ఫెడరేషనునర్టబవిరక్తవిషయము, ప్రజలకు దీనితో అణుమాత్రమైనా సంబంధములేదు, సంస్థానాధిపత్యముల కు తిలోదకము లాదులుటకు మేము సంసిద్ధులము. మాజన్మహక్కులు, కృతనిశ్చయము లణచివేయబడుచుండుట సహించజాలము. కాబట్టి మీరందరు మేల్కొంచి రానున్న సమరమునకు సంసిద్ధులుగా నుండవలయున"ని ప్రజల హెచ్చరించిరి.

వైప్లవిక ప్రబోధము

కలకత్తా, మార్చి ౨౨

అనందబజారు పత్రికా లిమిటెడు మేనేజరు మాకేంద్రనాథ మున్షి గారి (ఢాకా జేలునందు మరణించిన రాజకీయఖైదీ) స్మారకసభయందొసగిన యుపన్యాసము విప్లవపూరిత మగుటంజేసి చీఫ్ప్రెసిడెన్సి మేజస్ట్రేటు ౧౨౪ సెక్షన్ ప్రకారము ౨౮ మార్చి తేదిన న్యాయస్థానమున హాజరగుటకై నోటీసు యిచ్చిరి.

ఆంధ్ర విశ్వవిద్యాపీఠ విద్యార్థుల విజయము

అంధ్ర విశ్వవిద్యాపీఠము యొక్క వాణిజ్య సంబంధములైన డిగ్రీలను మదరాసు ప్రభుత్వముయొక్క ఉద్యోగములలో చేరుటకు అర్హతకొసంగునవియని పబ్లిక్ సర్వీస్ కమిషనువారు అంగీకరించకపోవుటచే అంధ్ర విశ్వవిద్యాపీఠ విద్యార్థులు కొన్నిరోజులు సమ్మె జరిపియుండి కకవాత్యాక సమ్మె చూని అ అవిద్యాపీఠముయొక్క ఉపాధ్యక్షులగు సి ఆర్. రెడ్డిగారు అడిగ్రీలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల కంగీకరించవలసినదని మదరాసు ప్రభుత్వమువారికి వ్రాసియుండిరి మదరాసు ప్రభుత్వమువారు వాటినిఅంగీకరించినట్లు ఇప్పుడు తెలియుచున్నది.

బ్రిటిషువారి విదేశాంగపద్ధతి

చెకోస్లొవాక్యాకు సహాయము నిరాకరింపబడుట

ఆంగ్లో జర్మన్ సంబంధములు ఆనాపేక్షితములగుట

లండన్, మార్చి ౪

నిన్న సమావేశమైన శిష్టసభయందు ప్రధానామాత్యులు హౌస్ ఆఫ్ కామన్సు సభయందు విశదపరచుచున్న విషయములగురించి యేకాభిప్రాయము విశదపరచిరి.

జర్మని యొకవేళ చెకోస్లొవాక్యాను అక్రమించుగా ముట్టడించిన బ్రిటన్ చెకోస్లొవాక్యాకు యెట్టివిధమగు సైనికసహాయము చేయుటకు సంసిద్ధులుగాలేరని చేంబర్లేన్ గారు నేటి సమావేశమునందు విశదపరచుచున్నారు.

ఇటీవల సోవియేటు రిష్యావారు ఫాసిస్టుల అక్రమణముల విషయమై ఆలోచించుటకై నేషన్ ప్రభుత్వముల అహ్వానించిరి. కాని దానివలన తగిన పరిష్కారము జరుగజాలదని గ్రహించి ఆ సభ ఆగిపోయినది.

ప్రస్తుతము స్పెయిన్ యందు బ్రిటన్వారి రచనలందించిన తాటస్థ విధానము అవలంబించుచుబడుటకు నిర్ణయింపబడినను ఎంతవర కొనసాగింపబడునో చూడవలసియున్నది.

బ్రిటన్ వారు జర్మనీవారి ఆస్ట్రియా అక్రమణ మంగీకరించుచు ఆంగ్లోజర్మన్ సంబంధములను ప్రస్తుతము అనవసరముగా భావింపబడుచున్నది కాని ఆంగ్లో యిటాలియన్ సంప్రతింపులు మాత్రము యథాప్రకారము జరుపబడును.

కడపటివార్తలు

సిల్వర్ జూబిలీ మాఫీల వసూళ్లు

(గోలకొండ విలేఖరి)

కలవకుర్తి మార్చి ౨౪

మ. ఘ. వ. నిజాంప్రభువుగారి రజతోత్సవ సందర్భమున రైతులకొసగబడి జమాబందిలో అమలుచేయబడిన మాఫీల తిరిగి తహసీలుదారు రైతులనుండి వసూలుచేయుచున్నారు.

మద్యపాన నిరోధక సంఘమువారి
విధానము, కార్యాచరణ పద్ధతి

శాంతముగా, ప్రేమపూరితముగా నిషేధ ప్రచారము జరుప వలయును

రాష్ట్రీయుల నైతిక పతనమునకు,

దుస్థితికి మద్యపానమే ముఖ్యకారణము

నవాబు మిర్జాయార్జంగు బహద్దురు గారి

సందేశము

వెల్లూరి మాణిక్యరావు

రాష్ట్రములోని వివిధ ప్రదేశములందే గాక, నగరములో నైతము దాదాపు ౨౫ ప్రదేశములలో ఈ సూర్య్ కాను మద్యపాన నిరోధక దినమును ఉత్సాహముతో జరుపుట, యీ రాష్ట్రీయులకు మద్యపానవిషయమున మంచిదైన పరిజ్ఞానము కలిగినదని [illegible]

[illegible]

... పరిణామములను చూపించి, మరట్టి పేరిట ప్రదర్శనములు చూపించవాలు, ఇట్టిమార్గములవలన, మానవదేహము పైబడునఘోరపరిణామముల నూహించగలరు.

మద్యపానమునకు, ఆరోగ్యహీనతకు కారణభూతమగు ఆల్కహాల్ పటములను గొప్ప డాక్టరులచే నిర్ణయింపజేసి ప్రకటింపుదుము. అంతేగాదు వారి ఉపన్యాసములు విని ప్రజలు బాధపడుట ధర్మము. [illegible] రాష్ట్రీయులకు వివిధ ప్రదేశములకు పంపబడును, మద్యపదార్థములందు కలుగు దోషములను ప్రజల భాషలలో [illegible] ప్రయత్నింతుము. [illegible] మద్యపదార్థముల అమ్మకము నిర్ణీత సమయము నతిక్రమించగూడదు. రోగముల రాకుండ [illegible] పదేశములు పరిశుభ్రముగా నుంచవలయును. [illegible] కల్లుపారాయిఅమ్మ [illegible] చూడవలయును. కష్టమునకు

అప్పుడప్పుడు కల్లుదుకాణముల దర్శించి, ఎక్సైజు పోలీసుల, [illegible] మాకు తెలుపవలెను. [illegible]

[illegible]

అన్ని మతములు [illegible] ప్రతివారికి తెలియచేతుము. జనులభావములు [illegible] దుష్పదార్థములనుగూర్చి గొప్పగొప్ప [illegible] మావద్ద గలవు. ఇది మావిధానపత్రము. కార్యాచరణపద్ధతి. మద్యపాననిషేధమునుగూర్చి బల్లవంతము, అత్యాచారము చేయరాదు. మీ మాటల వినినవారిపై కోపగించకుడు మంచి మాటలతో, సమరసమున పని జల్లదీయవలెను. వారికి సత్కార్యము చేయుచు [illegible] ప్రోత్సాహించవలయును [illegible] మిమ్ములను దూలనాడిన, అసభ్యముగా ప్రవర్తించిన, ఓపికతో సహించవలెను. ఆదే మీశక్తికి [illegible] సూచన. [illegible] ప్రజలమనస్సు [illegible] దేశముల నంటరాదు. ప్రజలబుద్ధిని, మనోభావములతో [illegible] ఇతరుల వైరభావములను [illegible] వైరభావముతో గాని, ప్రతికూలభావముతో గాని ఖండించ వలదు. [illegible] అత్యాచారములవల్ల కలుగు విజయము కన్న ప్రేమపూరిత సంబంధముతో కలుగువిజయము శాశ్వతము. కావున నియమితమార్గముల నుండి ఒకఅడుగైనను తప్పిపోవలదు. మావిధానముపై అమలు చేయు మద్యపాననిరోధకసంఘము [illegible] ఇందుకన్న [illegible] చేసినదంతయు వ్యర్థమగును.

కలకత్తాకు
గాంధిమహాత్ముని రాక

బెంగాలు రాజకీయ ఖైదీల
విడుదలను గూర్చి సంభాషణలు

కలకత్తా: మార్చి
కలకత్తాలో స్వాగతము

గాంధిమహాత్మునికి ఆరోగ్యము చేకూరగనే, వారు కలకత్తాలో రాజకీయఖైదీల విడుదలకై ప్రయత్నించుటకు నిశ్చయించిరి [illegible] శ్రీయుత మహాదేవ దేశాయి, ప్యారిలాలు, శ్రీమతి డాక్టర్ సుశీల నాయర్ గారలతో [illegible] ౧౭ మార్చి నాటి ఉదయము కలకత్తాలో దిగిరి. [illegible] కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు సుభాసు చంద్రబోసు గారును, పలువురు కాంగ్రెసు వాలంటీరులు వారికి స్వాగతమిచ్చిరి. మహాత్ముడు సపరివారుడై శరచ్చంద్రబోసు గారి ఇంటికి పోయి, అక్కడ విడిసిరి.

రక్తపు పోటు

కలకత్తా చేరగనే డాక్టర్ సునీల్ బోసు గారు మహాత్ముని పరీక్షించగా రక్తపుపోటు హెచ్చుగనున్నట్లు కనబడుటచే వారిని విశ్రాంతిగైకొనవలెనని కోరిరి. మధ్యాహ్నము మరల డాక్టరు బి.సి. రాయ్, డాక్టర్ సునీలబోసు గారలు పరీక్షించి మహాత్ముని ఆరోగ్యము వారు పోయిన నవంబరులో కలకత్తాలోనుండి వెళ్లినప్పటికంటె బాగానే యున్నదని చెప్పిరి. రక్తపుపోటు విశేషముగా హెచ్చుకుండి, తగ్గుటకు ప్రతిదినము [illegible] ఆరోగ్యమును [illegible] మహాత్ముడు కలకత్తా [illegible]

[illegible]

సంభాషణలు

[illegible]

౧౭ మార్చినాటి కార్యక్రమము

[illegible]

ఆరోగ్యము

[illegible]

౧౮ మార్చినాటి కార్యక్రమము

[illegible]

లిథూనియా

దాని పుట్టుపూర్వోత్తరాలు

పోలెండు లిథూనియా సమరసన్నాహములు

ఇప్పటికి ౨౦ సంవత్సరములకు పూర్వము అనగా క్రీ. శ. ౧౯౧౮ సం॥ ఫిబ్రవరి ౧౬ వ తేదిన లిథునియాయొక్క స్వతంత్ర ప్రజాసత్త రాజ్యముగా ఏర్పడినది. దీనివైశాల్యము ...చదరపుమైళ్లు. జనసంఖ్య ... లక్షలు. బాల్టిక్ సముద్రప్రాంతమునకు ...

విల్నా ప్రదేశమునందు క్రీ. శ. ౧౯౦౫ సం॥ లో ...౧౮ లిథునియా ప్రజాప్రతినిధుల మహాసభయందు లిథునియా సంపూర్ణస్వాతంత్ర్యము ప్రకటింపబడినది. రష్యాలో బొల్షివిక్ విప్లవము జయించెను. బొల్షివిక్ ప్రభుత్వమువారు ప్రతిజాతి స్వతంత్రతబడసి తన ప్రభుత్వపద్ధతి నిశ్చయించు అధికారము బడసియున్నదని ...

మహారాణీగారి భూరివిరాళము

మధ్యరాష్ట్రములో విద్యామందిరముల విధానము

శాసనసభవారామోదించుట

నాగపూరు మార్చి ౧౫

నేడు మధ్యరాష్ట్ర అసెంబ్లీలో ఆదాయవ్యయముల విషయమైనచర్చలో విద్యాశాఖకు కోరబడినమొత్తముపై చర్చ జరిగెను. ఒక్కొక్కతహసీలులో రెండు విద్యామందిరములను స్థాపించుటకు రూ ... లక్షలు కావలెనని విద్యాశాఖమంత్రి రవిశంకర శుక్లగారు కోరిరి.

ప్రతికూలపక్షనాయకుడగు రాఘవేంద్రరావు గారు ఈమొత్తమును కేయురూపాయలకు తగ్గించవలెనని కోతప్రతిపాదనము చేయుచు ఈవిధానము జయప్రదముగా సాగుట అసంభవమనియు, ఒక తహసీలులో విద్యామందిరములనేర్పరచి, అవి జయప్రదముగా జరిగినతర్వాత రాష్ట్రమునకంతటికిని ఈవిధానము వ్యాపింపజేయవచ్చుననియు, సూచించిరి.

నోటీసు

కొడిత్యాల లింగయ్య కొమరుడు నరసయ్య సా॥ భోనగిరి జిల్లా నల్గొండ యిందుమూలముగా అందరికి తెల్యచేయటం యేమనగా, నాతండ్రియగు కొడిత్యాల లింగయ్య మరియు నాపినతండ్రియగు కొడిత్యాల సత్యయ్యయును అవిభక్తంగా యున్నారు. ... సంవత్సరముల క్రింద నాతండ్రియగు లింగయ్య కాలంచేసినదాదిగా నేనున్ను మా పినతండ్రిగారున్ను అవిభక్తకుటుంబంగా జీవించి వ్యాపారం చేస్తువుంటిమి. ప్రస్తుతం నాపినతండ్రిగారు యితరులను ... కారణంన మాసమిష్టిస్థిర చరాస్తిని నాకు తెల్యకుండ అన్యాక్రాంతం చేయుదలచినట్లు తెలియుచున్నది. మా సమిష్టిఆస్తిని నాఅనుమతిలేనిది ఎవరు కొనుటగాని, గిర్విపుచ్చుకొనుటగాని నాపిన తండ్రిగారికి యేవిధమైన హక్కులేదు. ... నాఅనుమతిలేనిది వారు తెచ్చుబాకీలకును మాసమిష్టి చరస్థిరాస్తిని యే ...

22-3-1938 భోనగిరిగంజ | దఃకొడిత్యాల లింగయ్య గారికుమారుడు నరసయ్య

గోలకొండపత్రిక

ఈశ్వర నామ సం॥ర ఫాల్గుణ బ॥ ౮

గురువారము

తనుల ఆందోళనకు ఇందూరు మహారాజుగారి ప్రత్యుత్తరము

తమ ప్రకటనను ఉపసంహరించ నిరాకరించుట

ఇందూరు, మార్చి ౧౯

"నేనీ ప్రశ్నను గూర్చిన అన్ని యంశములను దేవాలయ ప్రవేశమునుగూర్చిన ప్రకటనమును చేయుటకు ముందే ఆలోచించితిని. తుదకు నాగరికతగల ఏ రాజ్యముగాని దేశముగాని తన ప్రజలలో నొకభాగమును అస్పృశ్యతాభారము క్రింద అణచి, ఇతరహిందువులకు ఒసగబడిన హక్కులను నిరాకరించజాలదను నిశ్చయమునకు వచ్చితిని." అని ఘనతవహించిన ఇందూరు మహారాజా హోల్కరుగారు హరిజనులకు సంస్థాన దేవాలయములలోనికి ప్రవేశమొసంగు ప్రకటనను రద్దుచేయవలసినదిగ సనాతన హిందువులు కోరినదానికి సమాధాన మిచ్చుచున్నారు.

వారింకను ఇట్లు తెలుపుచున్నారు. "నా ప్రజలలో కొంతమంది ఇంకను కాలానుసారముగ నడచుకొనుటకు ఇష్టపడకుండుట నాకు వ్యసనము కలిగించుచున్నది. ఆయాజ్ఞ రద్దుచేయవలసినదను మీ కోరికనుగూర్చి నేనాలోచించజాలను. మీరందరును అస్పృశ్యతాకళంకమును తొలగించుటలో నాకు తోడ్పడవలసినదిగ మిమ్ములను నేను కోరుచున్నాను. ఇది హిందూమతముయొక్క నిజమైన సిద్ధాంతములకు ఎంతమాత్రము విరుద్ధముగాదు."

రైలు రాకపోకలు

H. E. H. ది నైజామ్స్ స్టేటురైల్వే

(పెద్దలైను)

చేరుట

	సికింద్రాబాదు.	హైద్రాబాదు. (బి.జి.)
	గం.ని.	గం.ని.
నం. 11 ఖాజీపేట-హైద్రాబాద బి.జి. ప్యాసింజరు	6-26	7-1 (బి)
నం. 2 వాడీ-బెజవాడ ప్యాసింజరు	7-52	8-26
నం. 1 బెజవాడ హైద్రాబాద ప్యాసింజరు	15-0	15.41 (ఎ)
నం. 10 ఢిల్లీ విజయవాడ్-సికింద్రాబాదు ప్యాసింజరు	20-30	2 -1

వెళ్లుట

నం. 9 సికింద్రాబాదు-ఢిల్లీ విజయవాడ్ ప్యాసింజరు	7-20	7-56
నం. 2 వాడీ-బెజవాడ ప్యాసింజరు	8-46	8-9
నం. 12 హైద్రాబాద బి.జి.-ఖాజీపేట ప్యాసింజరు.	19-45	19-4 (బి)
నం. 1 సికింద్రాబాదు-వాడి ప్యాసింజరు.	17-20	17-55 (బి)

(చిన్నలైను)

చేరుట

	సికింద్రాబాదు,	హైద్రాబాదు (ఎ.జి.)
	గం.ని.	గం.ని.
నం. 31 మన్మాడ్-హైద్రాబాద యం.జి. ప్యాసింజరు	6-50	7-34
నం. 35 ద్రోణాచలం-సికింద్రాబాదు-ప్యాసింజరు	18-50	18-18
నం. 33 మన్మాడ్-హైద్రాబాద ఎం.జి. ప్యాసింజరు	20-41	21-10
నం. 27 ద్రోణాచలం సికింద్రాబాదు ప్యాసింజరు	6-0	5-25

వెళ్లుట

నం. 34 హైద్రాబాద ఎం.జి. మన్మాడ్ ప్యాసింజరు	7-33	6-50
నం. 36 సికింద్రాబాదు-ద్రోణాచలం ప్యాసింజరు	7-0	7-24
నం. 32 హైద్రాబాదు-యం.జి. మన్మాడ్ ప్యాసింజరు	20-0	19-5
నం. 8 సికింద్రాబాదు ద్రోణాచలం ప్యాసింజరు	22-0	22-20

నోటు:—

(ఎ) హైద్రాబాద బి.జి. చేరిన సికింద్రాబాదు వెళ్లును, తిరిగి సికింద్రాబాదకు 17-20 గంటలకు వాడీకి బయలుదేరును.

(బి) ఈబండ్లు ఖాజీపేటలో ఢిల్లీ,మద్రాసు వచ్చు. వెళ్లు గ్రాండుట్రంక్ యెక్స్ప్రెస్ బండ్లలో, వారా బెజవాడమధ్యగల బండ్లతో కలుపును.

ఇందూరు మహారాజుగారి ఆజ్ఞ

ఆ సంస్థానమునందలి హరిజనులు చిరకాలమునుండి అనుభవించుచుండిన అసౌకర్యములను తొలగించుటకై ఘనతవహించిన ఇందూరుమహారాజుగారు అనుగ్రహించిన ఆజ్ఞ నిజముగా ధైర్యముతో చేయబడినది. తిరువాన్కూరు మహారాజుగారు తమసంస్థానముయొక్క అధికారమునకు లోబడియున్న దేవాలయములన్నిటిలోను ప్రవేశించి దేవదర్శనము చేసికొనుటకు హరిజనులనబడు తెగవారలకు గూడ హక్కుగలదని ప్రకటించినపుడు, వారి యాజ్ఞకు వారి సంస్థానమందలి సనాతనులనేకులు ప్రతికూలురుగ లేకుండిరి. కాని ఇందూరు సంస్థానములో సనాతనుల ప్రాతికూల్యము సంపూర్ణముగ నిర్లక్ష్యము చేయ దగినంత హీనముగాదు. ఈ ముఖ్య నిదర్శనములు మహారాజుగారి ప్రకటనము ననుసరించి, మార్చి ౧౦ వ తేదినాడు హరిజనులు సంస్థాన ప్రధాన దేవాలయమగు "గోపాలమందిర"ము లోనికి ప్రవేశించుటకై ఊరేగింపుతో పోవలచినపుడు సనాతనులు కొందరు ప్రధాన మంత్రిగారివద్దకుపోయి ఆ ఊరేగింపు నాపవలసినదని కోరియుండుటయు, కోరిక భగ్నమైన తర్వాత, ఊరేగింపు పోవునపుడు త్రోవలో ఒకటి రెండు చోట్ల ఊరేగింపులోని వారలపై, చిన్న రాళ్లు వేయబడుటయు నైయున్నవి. తర్వాత ఆ సనాతనులు మహారాజాగారు హరిజనులకు సౌకర్యముల నొసగుటకై గావించియుండిన ప్రకటనమును రద్దు చేయవలసినదని మహారాజాగారికే తంతి ద్వారా విన్నవించుకొనిరి. అందుకు మహారాజుగారు ఇట్లు సమాధాన మిచ్చిరి.

"నేను దేవాలయ ప్రవేశమునుగూర్చి ప్రకటనను గావించుటకు ముందే ఈ సమస్యను గూర్చిన అన్ని అంశములను ఆలోచించితిని. తుదకు నాగరికతగల ఏదేశముగాని, రాజ్యముగాని తన ప్రజలలో కొందరిని అస్పృశ్యతయను బరువు క్రింద అణచుచు, వారలకు ఇతర హిందువుల కీయబడిన హక్కులను నిరాకరించజాలదు ... ... నాయాజ్ఞను ఉపసంహరించుకొనవలసినదని మీరు కోరినదానిని గూర్చి నేనాలోచించ జాలను. అస్పృశ్యతాకళంక నిర్మూలనలో మీ రందరు నాకు తోడ్పడుటకై నేను కోరుచున్నాను. ఇది హిందూ మతముయొక్క నిజమైన సిద్ధాంతములకు ఎంతమాత్రము నిరుద్ధము కాజాలదు."

కనుక తిరువాన్కూరు ప్రజాభిప్రాయబలము అనుకూలముగా నున్న సమయము కనిపెట్టి హరిజనులకు దేవాలయ ప్రవేశపుహక్కును ప్రసాదించి ఇందూరు సనాతనుల అభిప్రాయమునకంటె ముందే హరిజనుల హక్కుల సంరక్షణకు పూనుకొనినదని దీనివలన తేటపడుచున్నది. నిజముగా ఇందుకు ఘనతవహించిన ఇందూరు మహారాజుగారి ధైర్యము, హరిజనులును తక్కిన హిందువులందరితో పాటు సరిసమానముగ తలయెత్తుకొని తిరుగవలెనని కోరువారలనుండి ఎంత ప్రశంసకైనను పాత్రమైనదే.

ఇందూరు మహారాజుగారి ప్రకటనలో హరిజనులకు అందరును పోవగిన పాఠశాలలు, విశ్రాంతిస్థానములు, బావులు మున్నగు వాటిని అనుభవించు హక్కును, వృత్తమవర్ణస్థులవలెనే వారలు ఇండ్లు కట్టుకొనుటకు ఆక్షేపణలేని చోట్లలో నెల్ల హరిజనులుకూడ ఇండ్లుకట్టుకొనుట కెట్టి యాక్షేపణలేదని స్పష్టపరచుటయు తిరువాన్కూరు ప్రకటనలోకంటె అధికముగనున్న విశేషములు. ఇండ్లవిషయములో పురపాలక సభల మంత్రిగారికి హరిజనులకు న్యాయముకలిగించు బాధ్యత యొసగబడినది. ఇట్లే తక్కిన అంశములను బాధ్యతా నిర్వహణ వ్యవస్థజేసి నపుడేగాని మహారాజుగారి ప్రకటన సాఫల్యము నొందజాలదు.

సికిందరాబాదు మద్యపాన నిరోధ సంఘ నివేదిక

సికిందరాబాదు మద్యపాన నిరోధసంఘమువారు ౧౯౩౭—౩౮ వ సంవత్సరమునందు, అంతకు పూర్వమే బోయిగూడ, గాస్మండి, నల్లగుట్టలలో తమచే స్థాపించబడిన మూడు కేంద్రములలోను ఎప్పటివలె పని నడిపించుట యేగాక, క్రొత్తగా గమనించదగినవిషయములు రెండుగలవు. అందొకటి అయిదవ జార్జిచక్రవర్తిగారిపేర క్రీడాస్థలము నొకదానిని స్థాపించుటయైయున్నది. ఈ క్రీడాస్థలమందు, వ్యాయామమునకు ఉపకరించు జిమ్నాసియములును, త్రాగుటకు మంచినీరు ఊరు ఊటలును గలవు. రెండవ విశేషమేమన, ఇన్ని ఏండ్లుగా, పైన జెప్పిన మూడు కేంద్రములలోను అనుభవమువల్ల తెలిసికొన్న చిక్కులను పరిష్కరించుటకై కార్యనిర్వాహక వర్గమువారు ఇక తమచే నియోగించబడిన ఒక ఉపసంఘముయొక్క సిఫారసుపై కొన్ని విలువగల సూచనలను ద్రవ్యము చిక్కు కొలది అమలు పరచుటకు నిశ్చయించిరి.

ఈ సూచనలలో మొదటిది బాలురకు చదువుకొనుటకై వేతనములను దానముచేయుట. ఇది బాలురకు విద్యపై అభిరుచి గలిగించి, మద్యము నుండి మనసు త్రిప్పించుటకు ఉపయోగించగలదు. రెండవది రెజిమెంటల్ బజారు మద్యపాన నిరోధ కేంద్రమును నిర్మించుట. మూడవది ప్రాతవియగు మూడు కేంద్రములలో రేడియో గ్రాముల నేర్పాటుచేయుట నాలుగవది పారశాలలలో మద్యమునుండి మనసు త్రిప్పించుటకై బోధనేర్పాటుచేయుట. దరిద్రులను ఋణబంధము నుండి విముక్తులజేయు నుద్దేశ్యముతో ఒకసిధి నేర్పరచుటకై గావించబడిన సూచన, చాలినన్ని వివరములు తెలియలేదను కారణముచే ప్రస్తుతమునకు మానుకొనబడినది.

ప్రతి కేంద్రమందును పిల్లలకు ప్రతి ఉదయము స్నానము చేయించి పరిశుభ్రములైన వస్త్రములను ధరింపజేసి, బాలురను బళ్లకుపంపి, బాలికలకు ఆ కేంద్రములందే ప్రాతకూటలు నేర్పబడుట ఎప్పటివలెనే జరుపబడెను. మొత్తము మూడు కేంద్రములందును కలిసి నివేదిక సంవత్సరమందు ౭౨౦౬ సంఖ్య అట్టి సేవను పొందిరి. అందు ౩౦౩౩ మంది హరిజనులు [illegible] నివేదికలో గమనించదగిన ఒక విశేషమేమన, ఇంతవరకు హరిజనబాలురతో కూడ తమ బాలురకు స్నానముచేయించువిషయమై ఆక్షేపణ చేయుచుండిన కాపీపనివారలు ఆ యాక్షేపణనుమాని కొనిరి. ఇది సంతోషించదగిన విషయము. ఇంతేకాక సాయంకాలమందు బాలురకు సుఖముగ ప్రొద్దుపోవుటకై క్రీడా వినోదముల వేర్పాట్లు చక్కగా నిర్వహించబడినవి. ఉదయము ౫ గం. మొదలుకొని ౭ గం.ల వరకును సాయంకాలము ౫ గం. మొదలుకొని ౯ గం.ల వరకును ఈ వ్యాయామ క్రీడా వినోదస్థలములు నిండి, చూడముచ్చటగానుండె నని నివేదికయందు చెప్పబడినది. ఈ క్రీడా వినోదములలో పాల్గొను వారలందరును ప్రతిరోజును తప్పక ఆకేంద్రములకు పై జెప్పబడిన కాలములందు వచ్చి పాల్గొను వారలైనచో, వారలమట్టుకైనను కొంత వరకైనను త్రాగుడు అలవాటు మరపించబడగలదని ఆశించవచ్చును. ఇంతే కాక పెద్దవారలకు ప్రాత, చదువులను నేర్పుటకై పై కేంద్రములవద్ద రాత్రివేళల ౭ గం.ల నుండి ౯ గంటలవరకు పని జరుపబడుచున్నది. ఇట్లు చదువుకొనుచున్నవారి సంఖ్య సగటున ౧౨౭ ఉండెను. వీరలందరును కూలిపనిచేసి జీవించుకొను వారలు. ఈ ౧౨౭ మంది లోను ౧౨౦ మందికి అధమపక్షము త్రాగుడు అలవాటు లేకుండునట్లైన నిరోధించబడినదని చెప్పబడుటచే, వారలకు విద్యనేర్పించుటకు చేసిన ప్రయత్నములు విఫలములు కాలేదని సంతోషించుచున్నాము.

మద్యపాననిరోధసంఘమువారు మద్యపానము మాన్పించుటకై ప్రచార ప్రబోధములను గూడ సాగించినారు. మూడు కేంద్రముల చుట్టుప్రక్కల మద్యపానమువలని నష్టములను గూర్చియు, పారిశుధ్యమును గూర్చియు ౪౯ ఉపన్యాసము లొసగబడెను; ఉపన్యాసభవనములు శ్రోతలచేనిండి యుండెను. మూడు కేంద్రములలో ఒక్కొక్కచోట ఒక్కొక్కరోజు స్త్రీలలో మద్యపాన నిరోధప్రచారమునకై సభలు జరుపబడినవి. ఇదంతయు గాక కొందరుసంఘ సభ్యులు ఇంటింటికి పోయి తల్లిదండ్రులకు పిల్లలను కల్లుదుకాణములకు తమతో కూడ తీసికొని పోవలదని ప్రబోధించిరి. అందుకు కొంతవరకైనను ఫలము కనపడినట్లు చెప్పబడినది. మరియు సంఘకార్య నిర్వాహకవర్గ సభ్యులలో నొకరగు శ్యామరావుగారు హైదరాబాదు సికిందరాబాదులలోనేగాక జిల్లాలలోను మద్యపాన నిరోధప్రచారము చేసిరి.

మొత్తముపైన సికిందరాబాదు మద్యపాన నిరోధకసంఘమువారు చేయుచున్న పని ప్రశంసనీయముగనే యున్నను, ఈ మందపద్ధతిచే దేశమునందు త్రాగుడు పోవుటకు ఇన్నియేండ్లుపట్టునని ఊహించుటకు వీలులేకున్నది. ఇంతమందికైనను త్రాగుడు మాన్పించగలిగితిమని సంఘమువారు చెప్పుకొనగల్గిన నాడే వారికృషి ఫలితమునుగూర్చి ఏమైనను అనుకొనగలుగుదుము. ప్రస్తుతము నివేదికలో సంఘముయొక్క ఆదాయ వ్యయ వివరములను గూర్చికూడ తెలుపుట ప్రజల సహకారమును సంపాదించుటకు సహాయకారిగ నుండగలదని సూచించుచు విరమించుచున్నాము.

మద్య నిషేధముకై ప్రజల నిశ్చయము

(గోలకొండ విలేఖరి)

జోగిపేట: మార్చి ౨౦

౨౭ మార్చిరోజు జోగినాథ గ్రంథాలయ సభ్యులు, విద్యార్థులు, యువకులు, ప్రభుత్వోద్యోగులు పురప్రముఖులు, భేతులను స్వరముతో మద్యపాన నిషేధ గీతములపాడుచు నగర వీధుల సంచరించుచు మద్య విక్రయశాలవద్దకు చేరిరి. ఆ సారికి అచ్చట ప్రజలుగూడ కూడి యుండిరి. మద్యపానదుర్వ్యసనములు, మద్యపానమువలన కలుగుచున్న అనర్థములు [illegible] బోధలప [illegible] గ్రామము [illegible] తీవ్రమగు ప్రచారము జరుగుచుండుట వలన మద్యపానము చాలా వరకు తగ్గినది [illegible] ప్రజలు కల్లు సారాయి త్రాగమని ప్రమాణము లొనర్చి సంతకములు పెట్టిరి.

ప్రకటనశాఖవారు గమనించవలె

హైదరాబాదు: మార్చి ౨౩

నిజామాబాదు యందలి పెదరాము మందిరములో దేవతా విగ్రహములపై యుండిన ఆభరణములలో సుమారు ౪౦ తులముల సువర్ణము అపహరింపబడిన వార్త ఆసోసియేటెడు ప్రెస్సువారివలన పత్రికల కందజేయబడినది. ఈ విషయమును మా విలేఖరి స్వయముగా విచారించ యిది సుమారు రెండుసం॥ల పూర్వము జరిగినటుల రూఢిగా తెలుపబడినది.

ప్రస్తుతము నిజామాబాదయందు యేర్పడిన విపరీత పరిస్థితుల వలన యిట్టి ప్రాచీనవార్తల ప్రకటనముతో కొన్ని నిష్కారణ అపోహలు కలుగ సంభవముగలదు. కావున ప్రభుత్వము వారిట్టి విషయముల ప్రకటన గావించుటకు కట్టుదిట్టములు సలిపి నేటి విషయములతో దీనికి సంబంధములేదనుట. యిది బహుపురాతనవిషయమని ప్రకటనశాఖవారుజనసామాన్యమునకు విశదపరచిన యెంతయో మేలు చేకూర్చిన వారగుదురు.

మద్యనిషేధ ప్రచారము ఫలించుట

(ఒక విలేఖరి)

చీరులకొండూరు: మార్చి ౨౦

ఇటీవల ప్రజలలో ప్రబోధము కలిగించుటకై గ్రామమున స్థాపింప బడిన బాలభక్త సమాజ సభ్యులు గ్రామమునందు తీవ్రముగా మద్యపాన నిషేధప్రచారము సలుపుచు ప్రజలలో చక్కని ప్రబోధము కలిగించుటవలన గ్రామవాసులు పూర్తిగా యీదురభ్యాసము మాను కొనిరి. కల్లువ్యాపారమీ గ్రామమునందు అగి పోయినది.

ఈ సమాజ సభ్యులు పరిసర గ్రామములగు పీకపల్లి, బంజెసోమవరము, నందుపట్ల, ముస్త్యాల, పోటకోదూరు, మొదలగు గ్రామములకేగి శాంతయుతముగా, ప్రబోధకరముగా ప్రజలకు మద్యపాన నష్టములు, అనర్థములు బోధించుటవలన ఆయా గ్రామములందు ప్రజలు చాలావరకు మద్యపానము మానివేసిరి. ముస్త్యాల గ్రామమునం దీవిషయమున శ్రద్ధతో కృషిసలుపుచున్న సాహెబు అలీ సహేబుగారు ప్రశంసనీయులు. వీరి సమాజమునందు సభ్యులుగా చేరిరి.

పోటకోదూరు గ్రామమునందు నిషేధప్రచారమునకు బూనుకొని ప్రయత్నించుచున్న చింతలపూరి రామిరెడ్డి, గోపాలరెడ్డి, వేంకటరామిరెడ్డి గారల కృషిఫలములో సంపూర్ణ విజయము బడసి తీరుదురని నిశ్చయముగా గలదు.

వేలుపూరులో కాము దహనము

మహమ్మదీయయువకుల దుండగములు

అరమూరుతాలూకా వేలుపూరునుండి ఒకరు, నిజామాబాదుజిల్లా ఆంధ్రజనసంఘ కార్యదర్శి, అభివృద్ధిపక్ష అధ్యక్షునిపేర ప్రాసిన ౧౨ తేదీగల లేఖ ప్రకటనార్థము మాకు పంపించబడినది అందు యిట్లున్నది.

"కాముని దహనము సోమవారము సాయంత్రము అయ్యేది జ్వరముఅవలని తహసీలుదారుగారు అక్కడ కొరాదదు అని యొక తారసాతూ వ్రాయించుకొని మంగళవారము సాయంత్రము చేసుకొనటానికి చెప్పినారు. మంగళవారము సాయంత్రము సుమారు నాల్గు సందల జనము పోలీసు జెమేదారు వం పోలీసు పటేలు వం నాకొపోలీసులు మొదలుగాగలవారలను కాముని దహనము చేసేచోటికి పోయియుంటిమి. అరుగురు తురక మాతేవకుసుల్కులు, జగడము చేయ కొట్టుచుండి ౫ ఇంతలో ఒకబాపుమియ్యావ, శేఖబహుమను ఇంటికి పరుగెత్తి తల్వారు తీసుకవచ్చి మిమ్ము నరికేస్తాము, మామీద మన్నుపడ్డాది అని వ్యాసమునుంచి తల్వారుతోయగా కొపురాజన్న రెండుచేతులుబట్టి అపినంతలో పోలీసులవచ్చి ఆతురకవానిని యింటిలోవేసి ౨ ఉప్పులుపెట్టి కాముకుని మాప్రజలకు తెలిమిచేయు బాగిరి ... ... రాత్రి ౧౨ గంటలు సమయము పోలీసులు ముంతెజెం తీముగల్ గారికి రిపోర్టు పంపినారు. ఇంతవరకు అనగా బుధవారము గంటలు ౧౨ వరకు రానులేదు....ముస్లింలు యే ప్రతిసంఘము లేక విడిచిపెట్టినారు ... ... పండుగ అగిపోయినది. ప్రజలకు అల్లకల్లోలము కలుగుచున్నది.

ఇట్లు

....

౧౩-౬-౪౭.

ఆచంటరుక్మిణీదేవిగారి రాజీనామా

మదరాసు. మార్చి ౨౩

మదరాసు కార్పొరేషను డిప్యూటీమేయరుగా నుండిన శ్రీమతి ఆచంటి రుక్మిణీదేవిగారు తమ పదవికి రాజీనామా నొసగిరి. వివరములింకను తెలియుటలేదు.

నందిగామ నారాయణగారి ప్రజాసేవ

(విజయ విలేఖరి)

దిగ్గాముకృష్ణాపావలి: మార్చి ౨

సకొలవర్షములులేక రాష్ట్రమునందంతటా క్షామపరిస్థితులు యీగ్రామములో సైతము సంభవించినవి. రైతులపరిస్థితి నానాటికి దుర్భరమగుచున్నది. పశువులకు మేతలేదు. త్రాగుటకు నీరు లేదు. ప్రజల దుఃఖాన్ని చూచి నందిగామ నారాయణగారు కొంత దానముగ రూపాయలు వ్యయపరచుచు బావుల త్రవ్వించుచున్నారు. దీనివలన ప్రజలకు నీటి సదుపాయమేగాక క్షామబాధితులకు కొంత వరకు ఉపశమనము కలుగుచున్నది.

ఇదివరకు శ్రీ నారాయణగారు గ్రామమున ప్రజోపయోగమునకు జరుగుటకు భజనమందిరము, పాఠశాల, గ్రంథాలయము వ్యాయామశాల నెలకొలిపి శక్తికొలది సేవ సలుపుచున్నారు. ప్రపంచవార్తలు ప్రజలకు బోధించుటకుగాను గోలకొండపత్రిక తెప్పించి ప్రజలకు చదివి వినిపించుచున్నారు.

పోలీసువారి ఆజ్ఞ వేదవాక్యమా?

ప్రజలు మహమ్మదీయులు కావలయునా!

(ఒక విలేఖరి)

బుజలాపురం: మార్చి ౧౬

ఇది భువనగిరి తాలూకాలో చేరిన గ్రామము. రాష్ట్రమునందు విరివిగా మద్యపాననిషేధ ప్రచారము జరుగుట పత్రికాముఖమున గాంచి యిచ్చట కొందరు యువకులు గ్రామవాసులలో మద్యపాననిషేధ ప్రచారము గావించుచున్నారు. ప్రచార ఫలితముగా చాలావరకీ దురభ్యాసము ప్రజలలో మానినది. గౌడులకిది కష్టదాయక మగుటంజేసి ప్రచారకులపై దౌర్జన్యము చేయుచున్నటుల వదంతులు ప్రబలెను. ౧౦ రోజులకు పూర్వ మొకరాత్రి మద్యవిక్రయశాలకు నిప్పంటుకొనెను. తాటియాకుల దైవముగ కాలిపోయెను. ఈ విషయము పోలీసువారికి రిపోర్టు చేయ సబుఇన్స్పెక్టరుగారు విచారణార్థమరుదెంచి మద్యపాననిషేధముల చెదరించి యీదురంతము వారిపైమోపుటకు ప్రయత్నించిరి. కాని యొక్కుసాగనందున "యిది ముస్లింరాజ్యము మహమ్మదీయులకు వ్యతిరేకముగా ప్రవర్తించ వీలులేదు. అభివృద్ధి కోరిన మతములుండాలి" అని ప్రజల హెచ్చరించిరి. దీనివలన ప్రజలు భయభ్రాంతులగుచున్నారు.

లక్నో విద్యాపీఠమందు సైనిక శిక్షణము

విద్యాపీఠము వారి తీర్మానము

లక్నో మార్చి ౨౨

లక్నో విశ్వవిద్యాపీఠపు కోర్టుయొక్క వార్షికసమావేశమునందు విశ్వవిద్యాయాత్రలైన బదులు సైనికవిద్య నేర్పవలెనని నిర్ణయించబడినది. విశ్వవిద్యాపీఠమువారు రాబోవు సంవత్సరమునుండి సైనికవిద్యను నేర్పుఏర్పాట్లను చేయుటకై సైనికశాఖవారిని కోరవలసినదని రాష్ట్రప్రభుత్వమునకు వ్రాసినారు.

మార్కాపురం తాలూకాలో క్షామ సావనరం

(3వ పేజీ ౬ వ కాలం తరువాయి)

గ్రామమునకు (౩)గంటలకు అర్హ్యాత్ము వారు తమ పరివారముతో వచ్చి చేసిరి.

ధన్నవాడ

ఇది మక్తల్ తాలూకాలో చేరిన పెద్దగ్రామము, పైరుపంటల నష్టమువల్ల, రీతులకు అహారపానీయములు లభించుటలేదనియు, సుమారు (౩—౪)వందల రీతులు గ్రామమువదిలి నగరమునకు జీవనోపాయమునకై వెళ్లినారని వచ్చిన ప్రముఖులతో గ్రామములు తెలుపుకొనిరి. అధ్యక్షులవారు స్వయముగా గ్రామమునందిరిగి, గ్రామాంతరము వెళ్లిపోకు ఇచ్చిన హరిజనులు తిండిలేకపడుచున్న కష్టములను వీక్షించిరి.

ఇచట గ్రామ ప్రజలతో ఇష్టాగోష్ఠిగా, ఆరోగ్యమునుగురించి సంభాషించి, కొన్ని గ్రామములకలిపి, ఒక పత్రీసంఘము స్థాపింపబడినది. కార్యనిర్వాహకులు ఎన్నుకొనబడిరి. రాత్రి (౯)గంటలకు ఇచట [illegible] బయలుదేరి మక్తల్ కు (౧౦)గంటలకు ప్రవేశించిరి.

మక్తల్

ఈగ్రామము మక్తల్ తాలూకాలో చేరినది. ఇచట పని పాటలవారు వచ్చిన ప్రముఖులను కలిసి, [illegible] తమకున్న ఇబ్బందులు నివేదనచేసిరి [illegible] ప్రబోధించి, [illegible] విచారించుకొని, [illegible] రము రాత్రి (౧౨) [illegible] తిరిగికొనిరి.

పోలీసు: రక్షణశాఖయేనా?

జానే పాటి సత్యనారాయణ

రక్తపాతములేని ఆస్ట్రియా-జర్మనీ సమ్మేళనము

(౨ వ పేజి తరువాయి)

సంయుక్త రాష్ట్రమున శాంతియేర్పడుట

అలహాబాద మార్చి ౨౩

గ్రామ మంతయు పరశురామ ప్రీతి

సోచావ్ కట్టుదిట్టములు

వర్తకుల దోపిళ్లకు అన్యాయ దౌర్జన్యములకు

ఆది అంతములేదు

ప్రభుత్వమువారుగాని, సంస్థానాధికారులుగాని రైతులను దోపిడినుండి రక్షించవలయును

మార్కెటు శాసనావసరము

(గోలకొండ విలేఖరి)

మదనాపురము, మార్చి ౨.

వనపర్తి సంస్థానములో చేరిన మదనాపురము అను గ్రామము రైల్వేస్టేషను పడకమునుపు ఎందుకును పనికిరాని కుగ్రామముగా ఉండెను. రైలువచ్చిన తర్వాత దానికి వనపర్తి రోడ్డుస్టేషన్ అను పేరువచ్చినది. గొప్ప వ్యాపారస్థలమైనది ...

హస్త పరీక్షకుల మోసము

(గోలకొండ విలేఖరి)

అభినందన సభ కనుమతి గతి

(ఒక విలేఖరి)

ఆంధ్రమహాసభాధ్యక్షుల పర్యటన

మహబూబునగరము జిల్లా

(స్వ. లేఖకుడు)

కొడంగల్

ఈగ్రామము గుల్బర్గా జిల్లాలో చేరిన తాలూకాస్థలము. అధ్యక్షులవారిని స్థానికప్రముఖులు కలిసికొని తమకష్టములు తెలిపి, ఈతాలూకా గుల్బర్గా జిల్లాలో ఉన్నందున, రాకపోకల యిబ్బందులు, గ్రామదప్తరమంతయు తెలుగులో నే యుండినను, ఆంధ్రేతరజిల్లాలో ఉన్నందువన పాలనాసౌకర్యములు లేవనియును, మహబూబునగరము జిల్లాలో చేర్చినచో, తమకుఎక్కువ సౌకర్యములు కలుగునని నివేదించిరి. పురప్రముఖులతో అధికనీతులను, ఆంధ్రోద్యమమునుగూర్చి ఇష్టాగోష్ఠిగా మాట్లాడి అధ్యక్షులవారు తమ పరివారముతో రాత్రి ౮ గంటలకువెళ్లి మహమ్మదాబాదకుచేరిరి.

మహమ్మదాబాదు

ఇచ్చటి హరిజనుల వాడకువెళ్లి అధ్యక్షులవారు, వారి పరివారము హరిజనుల అన్నపానముల సౌకర్యములు, గృహములు, మున్నగువాటిని వీక్షించుచుండగా పోలీసుజవాను ఏతెంచి, జిల్లాసంఘ కార్యదర్శిగారిని అమీనుసాహెబుగారు రమ్మన్నారని తెలిపెను. ...

నారాయణ పేట

(రవ పేజీ ౨ వ కాలం చూడుడు)

రక్తపాతములేని ఆస్ట్రియా జర్మనీ సమ్మేళనము

ఆకస్మిక సంఘటనముకాదు, సహజ విషయము

ప్రాచీన చారిత్రక ప్రబలాధారములు

ఆస్ట్రియా జర్మనీ దేశముతో చేరవలెనా లేక స్వతంత్రముగ నుండవలెనా యను ప్రశ్నపై ఆస్ట్రియా ప్రజల ఓట్లను గైకొనుటకు ఆస్ట్రియా ఛాన్సెలరు షూష్నిగ్ గారు ఆదివారము ౧౩ మార్చియు ప్రకటించిరి. కాని జర్మనీ ఛాన్సెలరు హిట్లరు గారు, ఆదివారమునాడు ఆవోటింగు జరుగరాదని షూష్నిగ్ రాజీనామా నీయవలెననియు, షూష్నిగుకు ౧౧ మార్చితారీఖు తేదిన హెచ్చరికగ తెలిపెను. వోటింగు మానుకొనుటకు షూష్నిగు అంగీకరించెను; కాని షూష్నిగు రాజీనామా నీయుటకు నిరాకరించెను. హిట్లరు తెలిపిన షరతులు నెరవేర్చకున్న నాజీనామాకు ౨౪ గంటలకాలము వ్యవధినిచ్చుచు, అప్పటికీ తయారు కాకపోయిన యుద్ధము చేయబడునని బెదరించిరి. షూష్నిగు ఆపత్తు రాజీనామా నిచ్చివేసెను. హిట్లరు సూచించిన సీసింగ్వార్టు షూష్నిగు స్థానమాక్రమించెను. జర్మను సేనలు ఆస్ట్రియా సరిహద్దులు దాటెను. ఆస్ట్రియా యొక్క ప్రాతప్రభుత్వము రద్దుచేయబడి క్రొత్తగా నాజీ ప్రభుత్వము స్థాపించబడెను. షూష్నిగ్ వారి సహచరులు ఖైదుచేయబడినట్లు వదంతి. వారలను విదేశములకు పంపగలరనికూడ వదంతి. ఏమైననేమి హిట్లరు ఒక్క నెత్తురుబొట్టు రాల్చక ఆస్ట్రియాను జర్మనీతో చేర్చుకొనగలిగెను.

బ్రిటిషు ప్రభుత్వమును ఫ్రెంచి ప్రభుత్వమును ఆస్ట్రియా స్వాతంత్ర్య మీవిధముగ భగ్నముచేసినందుకు హిట్లరుకు తమ తమ ఆగ్రహముల దెలుపులేఖలను పంపిరి. జర్మనీ విదేశాంగ శాఖాధికారి ఆలేఖలకు జవాబుల పంపుచు ఇవ్విషయమున మీరు మేల్కొంటిరా అని ఎత్తిపొడచిరి. ఆమాట నిజము. ఆస్ట్రియా జర్మనీ స్వాతంత్ర్యము ఇపుడు ఆకస్మికముగ ఊడిపడలేదు. దీనికి పూర్వచరిత్ర చదివినచో అది తేటపడగలదు. ఆపూర్వ చరిత్ర క్రింద సంక్షేపముగ వర్ణించబడుచున్నది.

హెర్ హిట్లర్ ఆస్ట్రియా దేశీయుడు. అతడు జర్మనీ ప్రభుత్వ నియంతగ అధికారమునకు వచ్చినది మొదలుకొని ఆస్ట్రియా దేశమును జర్మను రాజ్యములో ఏకము చేయుట తన ప్రధానకర్తవ్యములలో నొకటియని నిర్ణయించుకొనెను.

ఆస్ట్రియా దేశము పేదు అంత పెద్దదిగాదు. ఆ దిను మూడు ఇంగ్లాండు దేశపు వైశాల్యములో అయిదింటవగాదు పాల్గొండును. జనసంఖ్య ౬౫౦౦౦౦౦ (లండను జనసంఖ్యకంటె చాల తక్కువ) యుండును. గతమహా సంగ్రామమునకు పూర్వము ఆస్ట్రియా దేశమునందు ౫౦౦౦౦౦౦౦ జనులుండిరి. జెకొస్లవేకియున్న మొదలుకొని ఏడ్రియాటిక్ వరకు వారలు నివసించుచుండిరి.

ఆస్ట్రియా దేశము దరిద్రదేశము. వియన్నా చుట్టును నున్న దేశమే కొంత ధనవంతమైనదని చెప్పవలెను. విశోషా మహా సంగ్రామానంతరము, జర్మనీలో ఇంకను నాజీతత్వము ఉదయించకపూర్వము, ఆస్ట్రియా పరిపాలన సాగించుటకుగూడ బ్రిటిషు వారినుండియు, ఇటలీవారినుండియు, ఫ్రెంచివారినుండియు సంపాదించిన ఋణములపై ఆధారపడవలసి యుండెను.

కాని డాక్టర్ డాల్ఫసు ఆస్ట్రియాను నియంతగ అధికారమునకువచ్చి ఈ పరిస్థితులలో మార్పుచేసెను. క్రమక్రమముగ దేశముయొక్క ఆర్థికస్థితి బాగుపడెను. ౧౯౩౩ నాటికి ఆస్ట్రియాబలము దృఢపడి, తన అంతరంగిక పరిపాలనయందు ఇతరదేశములు జోక్యము పుచ్చుకొనుట సహింపజాలమనునంత స్థితికి వచ్చెను.

కాని జర్మనీ, ఇటలీ, దేశప్రభుత్వములు మాత్రము జోక్యము పుచ్చుకొనుట మానలేదు. ఆస్ట్రియా రాజు (ప్రిన్సు స్టార్ హెంబర్గు ఇటలీ దేశపు ఫాసిజం పక్షపాతియగుటచే ఇటలీదేశపు జోక్యమునకు అవకాశము కలిగెను. నాజీలకెల్ల అవకాశమున్నదవగా ఆస్ట్రియాలో జర్మనీ ప్రధాన పట్టణమగు బెర్లినునుండి వచ్చు ఆజ్ఞలను అనుసరించి నడచు ఒక బలీయమైన రాజకీయ పక్షము చిరకాలమునుంచి యుండెను.

డాక్టర్ డాల్ఫసు ఇటలీమీద జర్మనీకిని జర్మనీమీద ఇటలీకిని ద్వేషము కల్పించుచు ఆస్ట్రియా స్వాతంత్ర్యమును చిరకాలము అపగలిగెను.

ఆస్ట్రియానుండి ఇటలీ అపేక్షించులాభమంతయు తనకును తాను అనుమానించుచున్న జర్మనీకిని మధ్య ఎటుగాని దేశమొకటి ఒకదేశముండుట మంచిదని తప్ప ఇంతకంటె ఎక్కువ ఏమియును లేదు. కాని తర్వాత ఇటలీయు జర్మనీయు కలిసి మైత్రి నేర్పరచుకొనుటవల్ల ఇటలీకి, ఆస్ట్రియాను స్వతంత్ర దేశముగ నుండునట్లు చూడవలసిన అవసరము లేకపోయినది.

కాని జర్మనీకి ఆస్ట్రియాలో జోక్యమునకు అవసరము అట్లుగాదు. ఆస్ట్రియాలో ౬౫౦౦౦౦౦ మంది జర్మనీభాష మాట్లాడువారలు గలరు. వారలందరును జర్మనీలో జర్మనులవలెనే జీవించుచుండిరి. ... జర్మనీదేశములో పరిశ్రమలచే తయారు చేయబడిన వస్తువులు అమ్ముటకు ఆస్ట్రియా ఉపయోగించును. జర్మనీకి కావలసిన వ్యవసాయ సంబంధములైన ముడిపదార్థములు ఆస్ట్రియాలో జర్మనుల వలన లభించుచుండును.

కావున ఆస్ట్రియాదేశము జర్మనీ దేశమునకు ... విర్పాటు ... పూర్వమునుండియు ... చుండెను. జర్మనీ రాజ్య విస్తీర్ణము ... కృషి చేయుచున్నారు. ఆస్ట్రియాలోకూడ జర్మనీప్రభుత్వము క్రింద ఆస్ట్రియా సామంతరాజ్య మగుచేమో యని ... చేత ఈ అర్థిక సమ్మేళనమునకు ప్రోత్సాహము చెప్పియుండిరి.

జాగర్‌జాగర్ గారు చెప్పినట్లు ఆస్ట్రియా దేశ జనసంఖ్యలో నూటికి ... అర్థిక సమ్మేళనమునకు అనుకూలురుగనే యుండిరి.

(౫వ పేజీచూడుడు)

భాషా ప్రయుక్త రాష్ట్ర విభజనము

మదరాసు, మార్చి ౨౩

శాసనసభయందలి కాంగ్రెసు సభ్యులు ఆంధ్ర, తమిళ, కేరళ, కర్నాటక రాష్ట్రములు, భాషాప్రయుక్తముగా విభజించుట కేకగ్రీవముగా అంగీకరించిరి. ఈ సమావేశమునందే యీ సభ్యులు ప్రభుత్వేతర సూచనలతో రాష్ట్రవిభజనమును ప్రతిపాదించుటకు నిశ్చయించిరి.

స్పెయిన్ సమరము

బార్సిలోనా మార్చి ౨౧

అల్కానీయెస్ ప్రాంతమునందు తేవ్రవైపు విప్లవకర సైన్యము విమానముల సాయమున వెడలుచున్నవి. వీరికనేక ప్రదేశములందు విజయము కలుగుచున్నటుల, ప్రభుత్వమువారు వారిని నడ్డుపరచుటకు జనాపా ప్రయత్నములు సాగుచున్నటుల తెలియుచున్నవి.

గోలకొండ వ్యాపారి విద్యావసతిగృహము

—హైదరాబాద.

పైసంఘమునకుచెందిన బాలుర విద్యాసౌకర్యమునకు నగరమునందు వసతిగృహ మేర్పరచబడినది.

ఆంధ్రము, ఉర్దు, ఇంగ్లీషుబాషలు వసతిగృహమునందు అనుభవముగల ఉపాధ్యాయులచే బోధింపబడును.

విద్యార్థుల భోజన, వసతిసౌకర్యము లను ఉపాధ్యాయుల వేతనము అన్నియు కలసి నెలకు రు. ౧౦ లు నిర్ణయించబడినది.

విద్యాభ్యాసము మొనరించు విద్యార్థులు సంవత్సరారంభమున పరాకాశాలలో తైతరగతులందు చేర్చబడుదురు.

ఆచారవ్యవహారములు పాటింపుచు బాలుర ఆరోగ్యవిషయములు గమనించబడును.

౨౧ ఖుర్దాదు ౧౩౪౭ ఫసిలిలోగా దరఖాస్తులు పంపవలయును.

వివరములకు:—

సీతాపతిరావు C/o యం. రామచంద్రరావు హై. వ. త్రూపుబజారు

చిక్కోపల్లి రామచంద్రరావు

బరోడాసంస్థానములో అస్పృశ్యతానిర్మూలము

శాసనసభలో చిత్తుశాసనము ప్రతిపాదించుటకు తెలియబరచుట

పూనా, మార్చి ౧౨

శ్రీయుత మహాదేవదేశాయిగారు హరిజన్ పత్రికలో నిట్లు వ్రాయుచున్నారు.—

బరోడా సంస్థానములో అస్పృశ్యతను నిర్మూలించుటకు ఆ సంస్థాన శాసనసభలో నానాజీభాయిఆర్య గారొక చిత్తుశాసనమును ప్రతిపాదింప దలచినారు. బరోడాసంస్థాన ప్రభుత్వమువారు చాల ఉదారభావము గలవారను విషయము అందరికిని తెలిసినదే. ఈశాసనము నుల్లంఘించిన వారికి ౬ నెలల ఖైదుగాని, రూ ౨౦౦ లు జుర్మానాగాని, లేక రెండును గాని విధింపబడునని చిత్తుశాసనములో చెప్పబడి యున్నది. హరిజనులకు అంత్యజులను పదము వాడుట మంచిదికాదు చిత్తుశాసనమందలి వాల్గవదఫాలో కొన్ని మార్పులు జరుగవలెను "ఏమతమువారికి చెందిన పూజాస్థలమైనను" అని యుండగూడదు ఇది కొనసాగదు, హిందూ దేవాలయములని స్పష్టముగా నుండవలెను "హిందూ దేవాలయములలో సవర్ణులకు గల హక్కులన్నియు హరిజనులకుగూడ నుండవలెను." అని సవరించవలెను. "వ్యాపార సందర్భమున వ్యక్తుల ఇండ్లలోనికిగూడ హరిజనులు వెళ్లవచ్చును" అనియున్నది. ఇది అక్రమప్రవేశము అగును కావున దీనినిగూడ మార్చవలెను ఇట్టి సవరణలతో నీ బిల్లు బరోడాశాసన సభలో నాలోచింప బడునని నమ్మెదను

కాశీసంస్థానములో రాజకీయసంస్కరణములు

శాసనసభా సంస్థాపన నిర్ణయము

కాశీ మార్చి ౧౪

కాశీ సంస్థానములో శాసనసభ యేర్పాటు చేయుటకు ఘనతవహించిన కాశీమహారాజాగారు నిశ్చయించిరి. సంస్థానప్రజలకు పరిపాలనయందు భాగమిచ్చుటకు శాసనసభ ఏర్పరచబడునని గజెట్టులో ప్రకటించబడెను. ఈశాసనసభలో సభ్యులెంతమంది యుండునదియు, వారలకేయే అధికారము లుండునదియు, సభాకార్యక్రమమెట్లుండవలెనో నిర్ణయించుటకు మహారాజాగారొక ఉపసంఘము నేర్పరచియున్నారు. ప్రభుత్వప్రధాన కార్యదర్శి ఈ ఉపసంఘమున సభ్యులుగ నుందురు.

మన్నా సంస్థానములో పన్నులనిరాకరణోద్యమము

సర్దారు పటేలుగారివద్దకు రైతుల విఫల రాయబారము

అహమ్మదాబాదు, మార్చి ౧౫

మన్నా సంస్థానములో రైతులు పన్నులు నిరాకరింప దీక్షించుకొని యున్న సంగతియు, సంస్థానాధికారులు రైతులను బీభత్సపరచుచుండుటయు, తెలిసినదే యున్నది రైతులు ఆబాధలన్నిటిని విన్నవించుకొని, సర్దారు వల్లభాయి పటేలుగారి సహాయము కోరుటకు నేటి ఉదయము వచ్చి యుండిరి.

పటేలుగారు ఈవిషయములో కాంగ్రెసుగాని, తానుగాని జోక్యము కల్పించుకొని రైతులకు సహాయము చేయజాలమనియు, రైతులు స్వశక్తిపై ఆధారపడి తమ యుద్యమము సాగించవలసి యుండునవియు చెప్పిపంపినటుల తెలియుచున్నది

మహమ్మదీయులకు స్వాతంత్ర సమరాహ్వానము

లాహోరు మార్చి ౧౫

పంజాబు ప్రధానామాత్యులగు సర్ సికిందర్ హయాత్ ఖాన్ గారి సోదర పుత్రులగు నవాబుజాదా మహమ్మదలీగారు కాంగ్రెసునందు సభ్యులుగా చేరిరి. వీరి తండ్రిగారగు ఖాన్ బహద్దరు నవాబు ముజఫ్ఫర్ ఖాన్ గారు పంజాబు శాసన సభ్యులుగానుండి రెవిన్యూమంత్రిగా రాష్ట్రమును పాలించిరి

ఫిరోజాపూరుజిల్లాయందు జరిగిన రాజకీయ మహాసభయందు మహమ్మదలీగారు ఖద్దరు దుస్తులతో గాంధిటోపితో రాగా ప్రజలందరు "కాంగ్రెసు జిందాబాద్" "ఇన్ క్విలాబు జిందాబాద్" యను జాతీయారావములతో స్వాగత మొసగిరి. అంతట వారిటుల యుద్బోధించిరి:—

"ఒకరి ప్రోత్సాహము వలనగాని, ప్రోద్బలముతోగాని నేను కాంగ్రెసునందు చేరలేదు. దేశమునందున్న దుష్టటుగా విశదపరచు ప్రతినిధిసంస్థ కాంగ్రెసుతప్ప మరొకటిగా వీలులేదని దీర్ఘాలోచనా నంతరం నిశ్చయించి చేరితిని ఈ మహాసంస్థ నిస్సహాయుల దీనుల, యుద్ధరించుటకు, అణగద్రొక్కబడు చున్న వారల విముక్తికి, దేశస్వాతంత్రస్థితికి ప్రయత్నించుచున్నది శ్రీమంత్రులు దరిద్రుల పీడించునపుడు దేశమునందైశ్వర్యము పుట్టించువార అనుభవించుచున్న అత్యాచారములు కన్నులారగాంచుచున్నపుడు, తరమేల బ్రిటిషు సామ్రాజ్యము వలన దేశము దోచబడుచుండుట, చాలాదుఃఖము కలుగుచున్నది. దేశవిముక్తికి కాంగ్రెసు సాధారణమార్గమగుటంజేసి దీనియందు నేను చేరితిని"

కాబట్టి నేటి సమాజేశమునందు పాల్గొనియున్న నాస్వమత సోదరులందరు మానవహృదయముతో దేశపరిస్థితుల దిలకించి స్వయముగా కాంగ్రెసునందు చేరుటయేగాక ప్రతివాడు దేశసౌభాగ్యమునకై అధమము ౧౦౦ నుండి మహమ్మదీయులను సభ్యులుగాచేర్చి దేశమునందు జరుగుచున్న స్వాతంత్ర సమరమునందు తమ దౌరాధర్త్యము ప్రదర్శింపవలయునని ప్రార్థించుచున్నాను. కాదు మీరందరు మీసర్వస్వముల దేశమునకై ధారబోసి జన్మసాఫల్యత బడయుడు,"

నిజామాబాదహిందువులపై అత్యాచారములు

'పిచ్చిఫకీరు' పిచ్చితనము

హైదరాబాదు, మార్చి ౧౫

"నిజామాబాద హిందువులను" శీర్షిక క్రింద ౧౩ మార్చివాటి "వైదిక సందేశ్" పత్రికా విశేషకి అపత్రికయందిటుల వ్రాయుచున్నాడు:—

బక్రీదుపండుగ సందర్భమున నిజామాబాదయందు గోహత్య జరుగుటచే హిందువులు రెండురోజులు సమ్మెపలిపిరి. నవాబు బహద్దురు యార్జంగుగారి యుత్తేజపూరిత, రోమాంచితోపన్యాసముల వలన యిచ్చటి మహమ్మదీయులు హిందువులను విపరీతముల బాధించుచున్నారు. పులంగరవిషిక స్నానమునకు, ఒట్టలు శుభ్రపరచుకొనుటకు వెళ్లుచుండు హిందూస్త్రీలు రొయిగశాళిచే యబడుచున్నారు. ఈమహాకార్యమునడ్డగించు హిందువుల నుదుండగీందురికరములతో గౌరవించుచున్నారు ఇచ్చట "పలంగ్ తోడ్"— మంచము విరుగగొట్టువాడు—యను నొక ఫకీరుగ లడు అతడు మహాత్మునియని బడుచున్నాడు. కాని అతని యున్మత్తత హిందూస్త్రీల రొయిగశాళిచేయడము, వారి మానభంగమొనర్చుటకేగిలదు. ఈవ్యక్తి హిందూముస్లిం వైషమ్యతకు కారణభూతుడగుచున్నాడు. ఈఫకీరొకరోజొకహిందూబాలునికి కోటిలో సున్నీచేయుటకు ప్రయత్నించుచుండ భూమయ్యయను నొక అర్యయువకు డడ్డుపడి తప్పించుటచే యీతడు తిరిగివచ్చు సమయమున ౨౫-౩౦ మహమ్మదీయులాతనిని చావమోదిరి పోలీసులకు రిపోర్టుచేయబడినది, ఫలితమింకను తేలలేదు.

౨౭-౨-౩౮ తేదీన కొందరు మహమ్మదీయులు పంగరా బోర్గాంవ్ పెళ్ళుత్రోవలో నొక హిందూస్త్రీని బలాత్కారముగా, ఘోరముగా చెరచిరి వారధిపై ద్యూటియందున్న ౩౦౫ నంబ్యరగల పోలీసు కాన్స్టేబిలు యీదౌర్జన్యమును చూచుచు నవ్వుచుండెను. లింగా రామకృష్ణయ్యయను సాహుకారిని యిద్దరుమహమ్మదీయులు చావమోదిరి ఇట్టి అత్యాచారము లనేకము లిచ్చటిహిందువులపై జరుగుచున్నవి కాబట్టి నిజాంప్రభుత్వమువారు యిట్టి అత్యాచారములపై తమ దయాదృష్టి ప్రసరింపజేసి అసంతుష్టి హిందూప్రజల దుఃఖమును దూరమొనర్చుటకు ప్రార్థించుచున్నాము

నేటి దేవాలయములు

ఆ దత్తాత్రేయ శర్మ

దేవాలయములుపవిత్రవంతములుదివమంతయు గక్షించిన ఆవి కుటుంబమునందుగల యనేక సుఖదుఃఖంబులవలనైన, క్షణమైన తన హృదయమున పరమేశ్వరారాధన సలుప నవకాశము జిక్కక సంసారసాగరము నీదుటయందే తనకాలము వ్యర్థముచ్చుచు నే పర్యాదినంబుననో శుచియ్యాతుడై యాపరమ కరుణామయుని పవిత్రస్థానమగు దేవాలయమును దర్శింపనేగును

అటగల పవిత్రదర్శనముచే నొడలు బులుకరిత్త నొకసారి యాదివ్యమంగళ విగ్రహమును తన హృదయకమలమునందు జేర్చి తన్మయుడై యానందించును. మానవుని హృదయ పరివర్తనమునకు దేవాలయము లొక సాధనము, పూర్వము యీ దేవాలయములే యాధ్యాత్మిక విజ్ఞాన దాయకంబులై మహనీయులను సద్గురు గరిష్ఠులనగు విజ్ఞానులకు నిలయంబులై అద్వైతామృతమును కడుపారగ్రోలిరు నాత్మ తత్వవేత్తలకును జిజ్ఞాసువులకును నివాసమై వైదిక చర్చలకు వేదరహస్య వివరణమునకు ముక్తికాంతా కరగ్రహణాభిలాషులకు నివాసస్థానమై యుండెడివని దలంచెదను, కాదేని శ్రీరామకృష్ణ పరమహంసవంటి మహనీయుల కావాసమై రేయెలయుండెడివి? ఆసేతు హిమాచలపర్యంత భూభాగమున యాత్ర రొనర్ప పర్ణమైనదిగా బూర్వీకేల నిర్ణయించియుండురు? కన్యాకుమారినుండి కాశ్మీరపర్యంత మధ్యభాగమున పవిత్రక్షేత్రములు, పుణ్యనదీనదంబులు పావన మహారణ్యములు రొన్నిరేలవిగలవు. తత్ప్రాంతములందు నివసించు పూజనీయులు మహర్షి పుంగవుల నెందరేని దర్శింపనగువారి యమూల్యోపదేశములు జన్మరాహిత్యమున కంకురార్పణ గాకపోవు. ఇట్టి మహోద్దేశముల మనసున నుంచుకొని రేయి వారట్టి నిర్ణయమును గావించి యుందురు. కాని ఆ కాలము వేరు—యీ కాలము వేరు, దూమశకటాది చలనయంత్రములచే నదీపట్టణారణ్యంబుల క్షణ కాలంబులో నిర్గమించి నత్వరముననే గాని తీర్థయాత్రలు వారములలో నేడు ముగింపబడుచున్నవి. అమూల్య సదుపదేశంబులకు నిలయమైన పవిత్రదేవాలయములు నేడు కేవల ప్రభూద స్వీకరణమునకై వినియోగింపబడుచున్నవి.

పరమేశ్వరుని నిజతత్వము గ్రహింపదగు దేవాలయములు నేడు కుక్షింభరులను ద్రవ్యార్జనా పరాయణులగు పూజారులకై కొన్నియు, వాటినిస్థాపించిన ఘనోద్దేశముల మరచించుచున్నవి. నేడు శ్రీకృష్ణజయంతి యుత్సవములు వైష్ణవ దేవాలయములందు జరుగుచున్నవి ఈ జయంత్యుత్సవములయందు ముఖ్యముగా నా మహనీయులు దేశాభివృద్ధికి గావించిన యమూల్య విషయంబులును, వారుబోధించిన యమూల్య తత్వోపదేశంబులను ప్రజలకెఱింగించి పరమేశ్వరునిపై భక్తిని ప్రబలింపజేయుటకు మారు శ్రీకృష్ణుడు బాల్యమునందు ఉట్లయందున్న వెన్న దొంగిలించి తినెనని వీధులలో నుట్లు గట్టి కొట్టుచుండు టెంత శోచనీయమో యూహింపుడు. ఆమహాత్ముడు వెన్నకై యుట్లుగొట్టెనని యుట్లు కొట్టించగలమేగాని మహనీయుడు దుష్టసంహారమొనర్చి ధర్మమును గాపాడి అర్జునున కుపదేశించిన యమూల్య తత్వమగు భగవద్గీత మొదలైన కార్యములలో నే శతసహస్రాంశమైన నొనర్పగలమా! మనవారలిట్టి జయంత్యుత్సవముల నేర్పఱచుటలో ఘనోద్దేశముగలదు. శ్రీరామకృష్ణాది మహాపురుషుల నిజతత్వము గ్రహించుట పరమధర్మము. అట్టి మహనీయులాచరించిన యుత్కృష్ట కార్యముల నెఱింగి వారి పదోన్నతుల ప్రజలు గ్రహించునట్లు జేయుటయే యీదేవాలయ ధర్మకర్తల ప్రధానవిధి—అట్లువారలొనర్పరేని యీ దేవాలయ స్థాపనోద్దేశమునకు విఘాతమగును. ఏలనన అద్వైతమే ప్రధానమతము గాగల మనకు యీదేవాలయోపయోగ మెంతవఱకో విజ్ఞులెఱుంగనిదికాదు. సామాన్యజనుల భావంబునందు పరమేశ్వరభక్తిని బాదుకొల్పుటే యీ యాలయ స్థాపనకు ముఖ్యహేతువు. అట్టి మహోత్తమాశయము లీనాటి దేవాలయము లెంతవఱకు నెరవేర్చుచున్నవి? భక్తినశించుచు నాస్తికత ప్రబలుచున్న యీరోజులలో దేవాలయముల యావశ్యకత ప్రజలకు గలిగింపవలయునన్న ధర్మకర్తలను యితర మహనీయులును, ఆస్తిక మహాశయులును దేవాలయములందు పరమేశ్వరుని నిజతత్వము మనోర్పిన సదుపదేశములు పరమశాంతిప్రదముగ నొనర్పవలయునని హెచ్చరించుచున్నాడను.

The only Leading National *Bi-weekly* of the Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12 | Hyderabad-Dn. | Thursday 24 th March 1938 | *Number* 89

షహీదుగంజు హడావుడి

లాహోరు: మార్చి ౨౩

నిన్న ఉదయము సుమారు ౮ గంటలకే ఊరాసర్తులవారగు గురుద్వారా షహీదు గంజునందు ప్రవేశించి అజాన్ యిచ్చుటకు ప్రయత్నించినందున వెంటనే అరెస్టు చేయబడెను.

షహీదుగంజ్ ద్వారమున కెదుట మరొక శ్రీ నివాసమున ప్రయత్నంప నిశ్చయించినందున అరెస్టు చేయబడెను.

మజ్లిస్ అహరర్, ఇత్తెహాదు మిల్లత్ వర్గపు స్వచ్ఛంద సేవకు అరెస్టు చేయబడిరి.

చీనావారి విజయము

హాంకాంగ్: మార్చి ౨౩

జపాను సేవలను దిముట్టించుటకు షాన్టాంగ్ దక్షిణమున రెండు చీనా సైనిక పటాలములు ఘోరముగా యుద్ధమొనరించెను.

సింధు మంత్రివర్గము రాజీనామా నిచ్చుట

ఇతరపార్టీలకు సవాలు

కరాచి, మార్చి ౨౩

చీరాల కాల్పులవిచారణ

చీరాల మార్చి ౨౧

నూతన మంత్రివర్గ మేర్పడుట

కరాచి, మార్చి ౨౩

మంత్రుల ప్రమాణోత్సవము

కరాచి, మార్చి ౨౩

హిందూముసలానుల ఐకమత్యమునకై గాంధిమహాత్ముని యత్నము

కలకత్తా ౨౦ మార్చి

కాలమాన నివేదిక

మనమాతృదేశ స్వాతంత్ర్యమును మనము చూచి తీరెదము

అంతర్జాతీయ పరిస్థితులు బ్రిటిషు సామ్రాజ్య క్షీణత్వ సూచితములు

విభేదము లంతమొందించుకొని దేశస్వాతంత్ర్యమునకు సమిష్టి కృషినలుపవలెను

కలకత్తా: మార్చి ౨౧

"మన జీవితకాలములోనే మన మాతృదేశమగు భారతవర్షము స్వతంత్రము బడసి తీరున నునది ప్రొద్దుపోని విషయము ముమ్మాటికి కాదు"ని అఖిలభారత జాతీయ మహాసభా

దృష్టిబలము కలిగినవారు మన జీవిత కాలము నందే భారతవర్షము తప్పక స్వాతంత్ర్యముబడసి తీరునని నిష్కర్షగా విశదపరచుట నిశ్చయము"ని నుడివిరి.

బోసుగారు ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులను, భారతజాతీయ మహాసభలము, గౌరవము, అధికారములను విశదీకరించుచు బెంగాలును పాలించియున్న వివిధసమస్యలు సుద్ఘాటించిరి.

"అంతర్జాతీయ రహస్యములు, పరిస్థితులు విపులముగా దిలకించుచున్న వారికి బ్రిటిషువారి

నగరములో బాలుర అపహరణము

కుట్రసంఘపు యునికి

హైదరాబాదు, మార్చి

ఆస్ట్రియా సభ్యత్వము వదలుకొనుట

లిథూనియా ప్రభుత్వము

మన్నానంస్థానములో పన్నుల నిరాకరణ

సర్దార్ పటేలుగారి ప్రకటన

నీలగిరి ప్రయాణము

అధికారుల మార్పులు

"హిందూ" శవము మహమ్మదీయుల కప్పగించుట

సంచిలో రూప్యములకు మారు పైసలు

డా. మూన్జిగుపై నేరారోపణము

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna Reddy